సూచన

పాఠకులారా!

మనసు ప్రధానం కాదు. పెళ్లి ప్రధానం కాదు. ప్రేమ లేని వివాహాలు చేస్తే—మనం అనుకున్నట్లుగా జరిగిపోవచ్చు. అసలు ఆ మహా విస్తృత పరిణామాలు మీ మనస్సులోకి? పెద్ద మనుషుల లా అనుసరించే వారు పిచ్చి మనుష్యులు కాకపోవచ్చు. ఇంతే విషయాలు—సెలవు.

— శ్రీ —



౧

ఇరవై సంవత్సరాలవయస్సుకంటె ఎక్కువ వుండదు. అందంగా ఉంటాను. నెలకు అరవై రూపాయల ఉద్యోగం. తండ్రికి ఒక్కడే కొడుకు. ఇంకేం కావాలో చెప్పండి? అని పుల్లయ్యశాస్త్రి చెబుతూంటే, నగసయ్యగారిలా అన్నారు.

"విన్నానండి. అంతా బాగానే ఉంది. కాని—"

"కాని—అంటున్నారేమిటండీ. ఏ విధమైన లోపమున్నా లేదు. కట్నం మామూలే గదా. ఆస్తికూడా ఉంది. సాలికి ఏడెనిమిదివందల రూపాయల ఆదాయం వస్తుంది. చాలా మంచిసంబంధమండి. ఈ రోజుల్లో ఇంతకంటే మంచిసంబంధాలు మన నియోగులలో లేవండి."

'అదంతా నిజమే అయియుండవచ్చును. నే గాదనను. కాని—'

'కానీ—కానీ అంటున్నారు. కట్నం విషయమా? పిల్లకి దగ్గిర దగ్గిర పది పదిహేనువందల రూపాయల నగలు పెడతారు.'

'కట్నం విషయమై కాదు. మరో యింతకట్నం ఇచ్చుకుంటాం అవసరమైతే.'

"అలాంటప్పుడింక నేమండీ! దివ్యంగా ఉంటుంది ఈడూ జోడూ"

'నా మాట పూర్తిగా చెప్పనివ్వండి'

'అయ్యో! దానికేమండీ!—చెప్పండి'

"చెప్పడాని కేముందలెండి. మీకూ తెలిసే ఉండచ్చు."

"వారి సంసారవిషయాలు నాకు పూర్తిగా తెలుసునండి"

"ఆ కుర్రవాడు మిలిటరీహోటల్సుకూ—ఇంకా అప్పుడప్పుడు వేశ్యాగృహములకూ—తిరుగుతూంటాడని విన్నానండి"

'రామ! రామ! అలాంటి దురభ్యాసాలుంటే అతనితండ్రి త్రవ్వి పాతేస్తాడండి. మీతో కెవరో కిట్టనివాళ్ళు చెప్పి ఉంటారీ మాటలు' అని

పుల్లయ్యశాస్త్రి తక్కున సమాధానం చెప్పాడు. దానికి నరసయ్యగారేమీ సమాధానం చెప్పలేకపోయారు.

'నిక్షేపంలాంటి సంబంధం నరసయ్యగారూ! మీ రిలాంటి నీలాపనిందలు నమ్మి లాభం లేదు. వారి సంసారవిషయాలు కొద్దో గొప్పో తెలిసినవాడను. కుర్రవాడు చాలా నెమ్మదయినవాడు. నాకు బాగా తెలుసు. అతనలాంటి దుర్వ్యసనాలను కని విని ఎరగడంటే నమ్మండి' అని పుల్లయ్యశాస్త్రి తిరిగి చెబుతూంటే నరసయ్యకూడా ఆమాటలు నమ్మాడు.

'పెండ్లికుమారుని పేరు క్రిష్ణమూర్తి గదండి చెప్పారు'

'ఔనండి. తండ్రిపేరు కామేశ్వరరావుగారు. తల్లి లేదు గదండి'

'ఇంక ఆడపిల్లలుగాని మొగపిల్లలుగాని లేరూ?'

'ఇం కెవరూ లేరండి—ఒక్కగాని ఒక్క కుమారుడు'

"అన్నీ బాగానే ఉన్నాయి. ఆ రెండూ లేకుండా ఉంటే సరి"

'మీ కటువంటి సందేహా లనవసరం. నే చెబుతున్నా వినండి.'

'పిల్లని చూసుకుందుకు ఎప్పు డొస్తారు?"

'రేపు సాయంత్రం నాలుగుగంటలకి'

'మంచిది. రమ్మనండి'

'సరేలెండి. మరి నాకు సెలవా?' అంటూ శాస్త్రి వెళ్ళడానికి లేచాడు.

"ఉండండి. తాంబూలాలూ వగైరా ఎప్పుడు"

'రేపేనండి. ఊరికే పిల్లని చూడకుండా పుచ్చుకోవడం బాగుండదని కాని ఎటువంటి ఆటంకాలూ ఉండవు'

'మంచిది వెళ్ళిరండి' అని చెప్పగానే శాస్త్రి లేచి వెళ్ళిపోయాడు సంతృప్తి కనబరచే ముఖంతో.

చూ శా ను లే !

నరసయ్య లేచి లోనికి వెడుతూంటే అతని కూతురు కమల ఆనందంతో చిరునవ్వు నవ్వుతూ వచ్చి—

'నాన్నా! ఇవ్వాళతోటి సంగీతం నేర్చుకోవడం ముగించేసినట్టే. కృతులు కూడా చాలవరకూ అయిపోయాయి'

'బాగుందమ్మా'

'అనక మేష్టారు ఒస్తారు. జీతం ఎనిమిది రూపాయలూ యివ్వాలి'

'దానికేం లేవమ్మా యిచ్చివేద్దాంలే.'

'అలాగే కాని, నాన్నా! మోహన్ చెల్లెలు ఎంత చక్కటి జమిటీకండువా వేసుకుందనుకున్నావ్! చాలా బాగుంది!—'

'ఓ! నువ్వూ అటువంటిదే కొనుక్కుందిగానిలే.'

'యింకా ఎప్పుడు నాన్నా!'

'ఇవ్వాళ సాయంత్రం.'

'ఇవ్వాళ సాయంత్రమే!'

'ఊఁ!'

'ఎంతో తెలుసా!'

'ఎంతైతే నేం?'

'పద్నాలుగు రూపాయలు.'

'ఇంతేగదా బ్రహ్మాండం.' అని అతను చెప్పగానే ఆమె మరింత సంతోషంతో లోనికి పరుగెత్తుకుపోయింది.

అతను లోనికి పోయి భార్య సూరమ్మ వంట వండుతూంటే ఆచేరువలోనే పీటవేసుకుని కూర్చున్నాడు.

సూరమ్మ అతనికేసి సరిగా చూడకుండానే—

'పది కాకుండానే వంట ఎలా అవుతుందనుకున్నారు? అప్పుడే సిద్ధం అయ్యారూ!' అంటూ పొయ్యిమీదనుంచి అన్నంగిన్ని దింపింది.

'ఓసి నీ అసాధ్యం గూలా! యింకా నేను మడిబట్టకూడా కట్టుకోందే అన్నాని కెలా వస్తా ననుకున్నావే!' అన్నాడు నరసయ్య.

నరసయ్యకేసి ఆమె ఒక్కమారు చూసి.

'సరిగా చూడలేదు కాబోలండి.'

'దానికేంగాని—యివ్వేళతోటి మన రమణికి కన్నెచెర వదిలి పోతుంది.

'ఏం! ఏమన్నా సంబంధం కుదుర్చుకొచ్చా రేమిటి?'

'కుదుర్చుకు రావడంలోనూ జమీందారీఫాయిలోది'

"లేకపోతే ఎలాగా కుదరదని మీకు తెలీదూ!" అంది చిరు నవ్వుముఖంతో.

"పెళ్ళికొడుకు తెల్లతెల్లగా—బాగుంటాడు"

"బాగులేకపోతే యిదివరకటి సంబంధాల గతే ఈ సంబంధానిక్కీ పడుతుంది"

"మళ్ళీ రమణి ఈ సంబంధానికేం నెపము తెస్తుందో?"

"దానికేం తెలుసు—కుర్రకుంక"

"అలా గనకు సూరీ. దా నిష్టం లేని సంబంధాలు చేసి ప్రయోజన మేమిటి?"

అంటూంటే రమణి అక్కడ కొచ్చి.

'అమ్మా! యివ్వేళేం, నాన్న నాకు కొత్తపమిట కొనుక్కొస్తా నన్నారే!'

'యివ్వేళకాకపోతే యింకెప్పుడు కొంటారు? రేపు పెళ్ళివారు కూడా వస్తారు.'

"పెళ్ళివారా!" అంది రమణి కంగారుతో.

"ఊ! చక్కగా ఉంటాడు వరుడు. యిదివరకట్లా తోసిపారెయ్యటానికి వీలుండదు." అని సూరమ్మ అంటూంటే రమణి హృదయం ఒక్కసారిగా బరువెక్కి పోయింది. ఆమె మనసు చివ్వుక్కుమనిపోయింది.

'పెళ్ళివారు? అంటే ఆమెకు భయం. ఆ మాట వినడమే ఆమెకు చాలా కష్టం కలిగిస్తుంది. ఆమె రెండుకళ్ళనుండి అప్రయత్నముగా రెండశ్రుబిందువులు నునుచెక్కిళ్ళపైనుండి జారాయి. ఆమె తల్లిదండ్రులది గమనించలేదు. ఆమె హృదయంలోని అలజడిని తల్లిదండ్రులకు తెలియకుండా కప్పిపుచ్చడానికి అచ్చటనుండి నిష్క్రమించింది. నరసయ్యగాని, సూరమ్మగాని ఏమి అనుమానము పడలేదు.

౨

మొదటిఆట సినిమా వదిలివేళను. [illegible] పదిగంటలుంది. వీధులలో వెలిగే విద్యుద్దీపాలార్పివేయబడినాయి. ఊరంతా చీకటిమయమైయుంది. కాని, నరసయ్యగారివీధిమాత్రం గ్యాసులైట్ల కాంతితో వెలిగిపోతోంది. పెండ్లిముహూర్తం చాల దగ్గరపడింది. గ్యాసులైట్లకాంతిలో పెండ్లిపందిరి వేయిస్తున్నా డాగృహస్థు. అది పెండ్లిపందిరి, మామిడాకుతోరణాలు కడుతున్నారు అరటిగెలలు వ్రేలాడగడుతున్నారు. పెద్ద పెద్ద కాగితంబుట్టలు వ్రేలాడగడుతున్నారా పెండ్లిపందిరకు. మామిడాకు తోరణాలతో, వ్రేలాడే కాగితంబుట్టలతో, పెద్ద పెద్ద అరటిగెలలు వ్రేలాడదీయబడి ఆపెళ్ళిపందిర చాలా శృంగారంగా కూర్చబడింది. అసలే వారిది నవీనపద్ధతులపై నిర్మింపబడిన చక్కటి మేడ. అది చాలాశృంగారంగా ఉంటుంది. దాని ముందర చక్కటి పెండ్లిపందిర వేయడంతో చాల సొగసుగా ఉంది ఆ వీధి అంతా. నరసయ్యగారికి రమణి అనే కూతురూ, ఇద్దరు మొగపిల్లలూ ఉన్నారు. అందువలన ఆ ఒక్కకూతురు వివాహమూ అతిఘనంగా నిర్వహించాలని కుతూహలపడుతున్నా డాయన. మూడు వేల రూప్యములు అల్లునికి కట్నంగా యిస్తున్నాడు. మరో మూడు

వేలు పెళ్ళికి ఖర్చుచెయ్య దలచుకున్నాడు. అలాంటప్పుడా పెండ్లి ఘనంగా ఉంటుం దనే చెప్పవచ్చును.

ఆగ్యాసులయిటు కాంతులు వారి పూలతోటలోనికికూడా ప్రవ రిస్తున్నాయి. ఆ పూలతోటలో మల్లిపందిర క్రింద యిద్దరు మనుష్యు లున్నట్లు నీడలు సూచిస్తున్నాయి. ఆ వ్యక్తులలో ఒకవ్యక్తి రమణి. మరియొకవ్యక్తి మోహనరావు. అతడు వారిప్రక్కవారి అబ్బాయి. ఆమెయొక్క చెలికాడు. బాల్యమునుంచీ కలిసియున్న ప్రియుడు. మోహన్ ఆమెతో కలిసి ఆడుకున్న రోజులూ ఉన్నాయి. ఆమెను ప్రేమించిన రోజులూ గడిచిపోయాయి. రమణిని మరియొక యువకుని కిచ్చి వివాహం చెయ్యడానికి నిశ్చయించారు.

రమణి—మోహన్ ముఖంలోకి తెలి తెలిలాడె తన నేత్రా లతో చూచింది.

'రమణీ!—' అన్నాడు మోహన్. ఇంకాఏమోమాట్లాడా లను కున్నాడు కాని అతని నోటంట మాట రాలేదు. అతని కంఠం శోక రుద్ధమైపోయింది.

"మోహన్—" అంది రమణి అతికష్టంమీద.

"విచారించి లాభం లేదు."

"విచారించక—చేసే దేముంది?"

"ఎందుకు విచారించడం! రమణీ!"

"నా దురదృష్టానికి"

"నీ దురదృష్టం కా దది. నా దురదృష్టం"

"ఎవరి దురదృష్ట మైతే నేం? మన జీవితాలు దుఃఖభాజన మైపోయాయి"

"అలా ఎన్నటికీ కావు"

"కావా!" అం దామె ఆశ్చర్య విషాదాలతో.

"కావు"

"ఎలాగ మోహనా!"

"ప్రేమవ్యాపారాలను శాంతింపచేయగల ఆరాధన ఉంది."

"ఆరాధన! ఆరాధనమున తమస్సులు వల్లార్తవా? ప్రేమలో ప్రజ్వలించే వ్యాపారాలకు శాంతి చేకూరుతుందా? వట్టిమాటలు. అపోహ" అని ఆమె నిరుత్సాహంగా సమాధానం చెప్పేసింది.

'రమణీ! పొరబా టభిప్రాయంలో ఉన్నావు.'

'కాదు. అలాంటి పొరబా టభిప్రాయం నాది కాదు. నీది.'

"ఆ! నాదా!" అన్నాడాతను భయాశ్చర్యములతో.

"ఆ! నీదే"

"ఎలాగో చెప్పు రమణీ! చెప్పు! తప్పుంటే సవరించుకుంటాగా"

'సవరించుకోనలే నని నీవే చెప్పేశావు'

'ఆ! అలా ఎప్పుడైనా అన్నానా!'

'ఆ! అన్నావు'

"నీ మాటలుగాని, భావంగాని నా కర్థం గావడం లేదు."

"అర్థం కావు. ఎలా అర్థమౌతాయి! ప్రేమించి సాధించ లేని అప్రయోజకులకు నా మాటలు అర్థం గావు. నిజమే!" అని ఉద్రేకంతో అంటే—

"ఆ సాధించ లేని అప్రయోజకుడినా! కాదు. రమణీ అలా యెన్నటికీని కాదు."

"ఎందుకు కాదు?"

"నేను సాధించగలను"

"లేవు"

"ఎందుకు కాను"

"అయితే నే గోరినప్రకారం హైదరాబాదు వచ్చేస్తావా!"

"రాలేక కాదు. రాగలను. తల్లిదండ్రులకు దూరంగావాలి—సంఘాన్ని తిరస్కరించాలి. అవినీతిపరు లనే అపనింద కొడిగట్టాలి. అవిధేయు లనే బిరుదాన్ని పొందడానికి సంసిద్ధులము కావాలి" అని యింకా మోహన్ ఏమో మాటలాడుతూంటే—

"ఛీ! ఇంకా ఏమైనా నిందలొస్తాయేమో జాబితా వ్రాయించు త్యాగంలేని ప్రేమ నీది. పొరబాటు" ప్రేమ కాదు, కామం. నా మానాన్ని, శీలాన్ని అపహరించావు. ఇపుడు నన్ను మరియొక యువకుని వివాహమాడ మని నిర్భయంగా తెగించి—సలహా యిస్తున్నావు యిదేనా నీప్రేమ?' అని ఆమె కాద్రమూర్తిలా మాట్లాడుతూంటే అతను నీరయిపోయాడు. ఏ మని సమాధానం చెప్పాలో తెలియక చాలా సేపు ఉక్కిరి బిక్కిరయిపోయాడు. ఆపాద మస్తకమూ అతని శరీరం కంపించిపోయింది. ఆమె మాట్లాడే ప్రతి మాటా శూలాలలా అతని హృదయాన్ని గాయపరచేసాయి. పదహారు సంవత్సరాల ప్రాయంలేని రమణి ఆ విధంగా మాట్లాడగల దని అతడెన్నడూ అనుకోనైనా అనుకోలేదు. చిన్న తనంనుంచీ ప్రేమించిన రమణి తన నా విధంగా తూలనాడుతుం దని తలంచనూ లేదు. ఆమె పిన్ననాటి చర్యలన్నీ అతని కండ్లకు కట్టినట్లు జ్ఞప్తికొచ్చాయి. అతని నోటంట మాట రాలేదు. మనిషి కొయ్యబారిపోయిన ట్లయినాడు. చివరకు అతని నోటంట ఈ మాటలు వెలువడ్డాయి.

'రమణీ! యింకా నువ్వు అజ్ఞానాంధకారంలో ప్రాకులాడుతున్నావు. ప్రేమకీ—కామానికీ చాలా దూరం ఉంది. ప్రేమ అనేది త్యాగాన్ని కోరుతుం దన్నావు. అది నిజమే, కాని, నువ్వు చెప్పే త్యాగంలాంటి త్యాగాన్ని నిష్కళంకమైన ప్రేమ ఆశించదు. నువ్వు చెప్పినట్లు సంచరించడం మాన మర్యాదలు లేనివాళ్ళకు. కులగోత్రాలు లేనివాళ్ళకు. నీ వింకనూ చాలా లేతవయస్సులో ఉన్నావు. కష్ట సుఖాలు నాటాలి.'

"మోహన్ ! ఈ నీతివాక్యాలు యింతకాలంనుంచీ దాచి ఉంచావా"

"నువ్వేలా అను; నే సహిస్తా. కాని నా ప్రేమమాత్రం నువ్వను కున్నటువంటిది కాదు. ఈ ఒక్క మాటమాత్రమే నేను నీకు చెప్ప గలిగినందుకు క్షమించు. రమణీ ఏ నాటికైన గాని నేను నీ వా..." అని అతడింకా ఏమో చెప్పబోతూంటే,

'ఫట్' మని అతని ఎడమచెక్కిలిమీద ధ్వనించింది. ఆ ధ్వని రమణి కుడిచెయ్యి కలుగజేసింది. అంత లెంపకాయ రమణి కొట్టిం డా కోపంలో.

మోహన్ ఒక చిరునవ్వుమాత్రం నవ్వాడు. రమణి అతని ముఖంలోకి మరియొకమారు తీక్షణంగా చూసింది. అతని ముఖంలో కనబడ్డ శాంతమునకు, కరుణకూ ఆమె ఆశ్చర్యపోయింది. అప్పుడు మాత్రమే ఆమెకు తాను చేసిన పని తెలిసింది.

'ఆ! లెంపకాయ!—ఈ చేత్తోటే!—' అని ఆమె రెండుచేతు లనూ ముఖాని కడ్డపెట్టుకుని ఆ ముఖం వెనుకకు త్రిప్పివేసుకుంది. మోహన్ ఏమీ జరుగనట్లు ఆమె తల నిమురుతూ,

"రమణీ! విచారించకు"

'మోహన్ ! నీ హృదయాన్ని—నీ ఉత్కృష్టభావాలనూ గ్రహించలేని మూర్ఖురాలను క్షమించవూ?' అని ఆమె కన్నీరు కార్చింది. అంతవరకూ దుఃఖాన్ని దిగమ్రింగుతున్న మోహన్ ఒక్క మాటు విడలగ్రక్కాడు. ఒకరి నొకరు గాఢంగా కౌగలించుకుని చంటి పిల్లలవలె ఒక్కమారు గొల్లుమని ఏడ్చారు. కాని, అచ్చట ఎవరూ లేకపోవడంవల్ల ఏ విధమైన ప్రమాదమూ కలుగలేదు.

"రమణీ! నా మాట విను. నన్ను మరిచిపో అప్పుడే నీకు మనశ్శాంతి ఉంటుంది. ప్రేమను సాధించేది ఆరాధన." అని అతను

చెప్పడంతోనే అంతవరకూ వెలుగుతూన్న గ్యాసులైట్లకాంతి తగ్గిపోయింది.

"రమణీ! గ్యాసులైట్లు తీసివేస్తున్నారు. మీ నాన్నగారు కూడా నిదురపోతా రనుకుంటాను."

'ఆ!'

'రమణీ! వెళ్ళు. నేనుకూడ వెళ్ళిపోతా'

అని మోహన్ అంటూంటే ఏం సమాధానం చెప్పాలో ఆమె కేమీ తెలియలేదు. కాని, చీకటిలో తన నిగ నిగలాడే కళ్ళతో అతని ముఖంలోకి చూసింది.

'రమణీ! విచారించకు. వెళ్ళిపో!' అని అతను కఠోరముగా కాసింది ఆ చీకటితెరలలో మాయమైపోయాడు. రమణి బరువెక్కిన హృదయంతో, నెమ్మదిగా లోనికి నడిచిపోయింది.

ఆమె దుఃఖముతో మంచముపై పరుండి వెక్కి వెక్కి ఏడ్చింది. మోహానుని అనవసరంగా లెంపకాయ కొట్టినందు కెంతయైన విచారించింది. ఆమె ప్రేమలత మొదటనే నరుకబడినందుకు అమితమైన దుఃఖము కలిగింది. ఆమె కా విద్యుద్దీపపుకాంతులలో ప్రతివస్తువు కూడ ఒక ఆయుధంలా కనుపించినాయి. "ఆత్మహత్య" అని ఆమె హృదయం అరచింది—కేకలు వేసింది. ఆమెకు మోహన్ మాటలు తిరిగి జ్ఞప్తికివచ్చాయి.

'రమణీ! చచ్చి సాధించేది లేదు. దేవుడున్నాడు. నిష్కళంక ప్రేమహృదయాలను కాపాడుతాడు.' అన్న అతని మాటలు ఆమెకు ఛాందసుని మాటలుగా తోచాయి. కాని, ఆ మాటలలో సత్యము కూడ యిమిడివుం దని ఆమెకు తోచింది.

ఆమెకు బ్రతుకుట కష్ట మని తోచింది.

ఆమె ఆ విధంగా నిద్రలేక దొర్లుతూ ఉండగా నరసయ్య ఆమె ఉన్న గదిలోనికి వచ్చాడు. ఆమె పడుకున్నట్లు నటించాలనుకుంది కాని, నరసయ్య ఆమె తలగడా చూచాడు. ఉబ్బిన ఆమె కన్నులను చూచాడు. అతని హృదయం బ్రద్దలయిపోయింది. ఆమె ఎందు కంత ఘోరంగా ఏడ్చిందో ఊహించనైనా ఊహించలేకపోయాడు.

'ఏమే రమణీ ఎందుకే అమ్మా! అలా ఏడుస్తున్నావ్! ఇంకా పడుకోలేదూ?' అని అడిగేటప్పటికి రమణి మరింత కంగారు పడింది. సమాధానం చెప్పడానికి కూడా ఆమె నోటంట మాట రాలేదు. దానితో నరసయ్య మరింత కంగారు పడ్డాడు.

'ఏమే అమ్మా! రమణా! అలా ఎందుకే ఏడుస్తున్నావు?' అని మరికొంచెం గట్టిగా అడిగాడు. ఆ గొడవకి చేరువలోనే పడుకున్న సూరమ్మకూడా లేచింది. సమాధానం చెప్పకపోతే మరింత గొడవ అవుతుందని రమణికి తెలుసును. కాని ఏమని సమాధాన మియ్యాలో తెలియడం లేదు. ఇంతలో సూరమ్మకూడ దగ్గర కొచ్చింది. ఆమెకు రమణి–మోహన్‌నుగూర్చి కొంతవరకూ చెప్పడముచేత ఆమెకు కారణం చూచాయగా తెలిసింది. భర్తకేసి ఓమారు చూచింది.

'ఎందుకేడుస్తోందో అలాగే నేమిటి కనుక్కోవడం; చాల్లెండి, నే కనుక్కుంటా; మీరు నడవండి.' అని భర్తను మరో గదిలోకి పంపేసి తలుపు గడియవేసింది.

'ఏమే రమణా! ఎక్కడైనా ఇంత చోద్యముంటుందా! ఆ మోహన్‌కంటే బాగుంటాడు.'

'నే నందుకోసం ఏడవడంలేదు'

'మ రెందుకు?'

'ఎందుకైతే నేం లే!'

'నువ్వలాగే అంటావు. మీ నాన్న నన్ను చంపుతున్నారు.'

(ఇంక ఏడవకులే'

"అన లతని గొడవ మరచిపో. మీ నాన్నకి తెలుస్తే నన్నూ నిన్నూ కూడా చంపుతారు. వాళ్ళు మనం ఒక శాఖవాళ్ళం కాము. లేకపోతే ఎలాగయినా పట్టు పట్టొచ్చు."

'ఇంకా గొడవ తలపెట్టకేం;'

'అలాగే పడుకుందూ నువ్వెళ్ళి' అని రమణి అనడంతోనే సూరమ్మ గారక్కడ్నుంచి వెళ్ళిపోయారు.

3

'బాజాభజంత్రీలు గట్టిగా వాయించండి.' అని మంత్రం చదివే శాస్త్రి హెచ్చరించి తిరిగి మంత్రం చదువుతూ.

'మంగళసూత్రం గట్టిగా కట్టునాయనా!—మూడు ముళ్ళూ బిగుతుగా వెయ్యి' అని పెండ్లికుమారుని చేతికి మంగళసూత్రం ఇచ్చాడు శాస్త్రి.

క్రిష్ణమూర్తి రమణిమెడలో మంగళసూత్రం కడుతున్నాడు. రమణికా మంగళసూత్రం కాదు ఒక ఉరితాడులా కనుపించింది. అప్రయత్నంగా ఆమె రెండు నయనాలనుండి రెండు దుఃఖబిందువులు రెండు మంగళసూత్రములమీదుగా జారాయి. మోహను ఒక్కడే ఆ అశ్రుబిందువులను చూచాడు. తక్కిన వారందరూ పెండ్లి హడావుడిలో అది గ్రహించలేదు.

ఆమె కార్చిన ఆ అశ్రుబిందువులను చూచాడు. అతని హృదయము వర్ణింపలేని ఆవేదన ననుభవించింది. మరోక్షణమైనా అచ్చట నిలువలేనంత అచ్చటనుండి చర చరా నడిచిపోయాడు. అంతమంది

వున్న ఆ పెండ్లిభవనములో ఆత సెంగుకలా వెళ్ళిపోయాడో ఎవ్వరూ కూడ ఆలోచించ లేదు.

రమణిమాత్ర మా దృశ్యమును గమనించింది. ఆమె మరింత శేవపరింది ఆమె చూస్తునే ఉంది గాని, ఆమె దృష్టిలో ఎదురుగుండా ఉన్న దేదియూ కనుపించ లేదు ఇంతలో,

ఆమె చీర చెంగూ—పెండ్లికుమారుని కండువా ముడివేసి. అగ్ని గుండంచుట్టూ ప్రదక్షిణాం చెయ్యాం డమ్మా! అన్నా డా మంత్రవేత్త.

రమణికూడ అగ్నిగుండంచుట్టూ ప్రదక్షిణంచేస్తుంది. మోహన్ గురించి ఆలోచించే రమణి దృష్టిలో అగ్నిగుండము సరిగా కనుపించ లేదు. ఆమె అగ్నిగుండముపై ఒక్క అడుగేసి కవ్వు మని కేక వేసి కాలు వెనుకకు లాగుకుంది. నలుగురు అమ్మలక్కలూ చుట్టుముాగారు. ఏమిటంటే—ఏమిటి?' అని కొంత గలాభా కేశారు కొంతసమునే టిలో ఆ గలాభా అణిగిపోయింది.

మరికొంత సేపటిలో పెండ్లికూతుర్ని లోపలికి తీసు కెళ్ళవచ్చు నని శాస్త్రి అనడముతో రమణిని లోపలికి తీసుకుపోయారు.

'ఏమే అమ్మా! అలా నిప్పులమీా దడుగేసా వేమే!' అని సూరమ్మ రమణి లోనికి రాగానే అడిగింది. కాని రమణి సమాధానం చెప్ప లేదు. .

"మన సాకచోటూ—మని షాకచోటా ఉం. ఇలాగేఅవుతుంది" అని సూరమ్మ తీక్షణంగా అంది. కానీ, రమణి మాట్లాడ లేదు.

సూరమ్మకు చాలా కోపం కలిగించింది రమణిప్రవర్తన.

పెండ్లిలో ఆలిని గొడవ తలపెట్టకే అల్లరవుతుంది—అని నే చెబితే నువ్వు ఎంతిమాత్రిమయినా వినిపించుకున్నావా! అంత మొండి తనమా, యింత లేసివాళ్ళకుకూడా అంత పెంకితనమై తే ఎలాగు? అని సూరమ్మ అంటూ ండగా రమణి మేనత్త అక్కడికి రావడము వల్ల సూరమ్మ ఆ ప్రస్తావన ఒదలివేసింది.

"ఒదినా పెండ్లికొడుకుకూడా బాగున్నాడుసుమా!"

"బాగు లే కేం!" అని సూరమ్మ ఒదినెగారితో అంది.

"పెండ్లికొడుకు కేదో ఉద్యోగమటి?"

'మరే. రాజమండ్రి పేపరుమిల్లులో నెలకి 60 రూపాయలట'

'ఓ స్వంతయిల్లుకూడా ఉందటగాదూ?'

'ఆ! అదీ రాజమండ్రిలోనే."

'చాలా దగ్గిరే బ్రిడ్జి దాటితే అత్తవారిల్లన్న మాట.'

'ఆ ఔను'

'పెండ్లికొడు కంతవరకూ చదివాడు'

'ఏదో చదివాడు. స్కూలుఫైనలువరకూ'

'ఏం! పేసు కాలేదు'

'పేసో, ఫెయిలో నాకు తెలీదు'

'మన రమణి ఫోర్తుఫారంవరకూ చదివిందిగా'

'ఆ! చదివింది'

'అత్తగారుకూడా లేదటగా'

'లేదు. ఆడపడుచులూ లేరు'

'ముసలిమామ ఒక్కడే అన్నమాట'

'మంచి సంబంధమే ఒదినా! మొగుడ్ని ఆడించేస్తుంది మన రమణి'

'దాని కేం తెలుసు, వెర్రిబాగుల్ది. దాన్ని అతగాడే ఆడిస్తాడు'

'ఎలాగయితే నేం ఎవరో ఒకరు ఆడుతూ ఉంటారు' అంది సూరమ్మ ఒదినగారు నవ్వుతూ—

సూరమ్మగారుకూడ ఓ నవ్వు నవ్వి ఊరుకుంది.

'రమణి అదోలా ఉంటుందేమి టొదినా'

'మొన్న దానికి కొంచెం సుస్తీ చేసింది'

'ఉహూ' అని ఊరుకుంది.

౮

రమణికి పెళ్లైయింది. పెళ్లితో బాటుగా శోభనముకూడా అయింది. రమణి అత్తవారింటికి పంపివేయబడింది. దగ్గర దగ్గర రెండు మాసాలయింది. ఆమె ఎన్నడూ భర్తను తాకి ఎరుగదు. పరపురుషుణ్ణి చూడనట్టుగానే చూచేది. కాని ఆసంగతి ఎవరికీ తెలియకుండా ఉంది. రమణికి భర్తను చూస్తే యెందుకో ఒకవిధమైన అసహ్యం కలుగుతూ వుండేది.

అతను పగలు నౌకరి చెయ్యడానికి పోయేవాడు. రాత్రి సినిమాలకీ—నాటకాలకీ—స్నేహితులకీ తిరుగుతుండేవాడు. అతని సంగతి చాలాభాగం రమణికి కాపురానికి వచ్చిన కొత్తలోనే తెలిసింది. క్రిష్ణమూర్తికి తండ్రిభయం బొత్తిగా లేదు. ఇరుగు పొరుగువారేమను కుంటారో అన్న జంకు అతని కిదివరకే లేదు.

రమణి 'భర్త ఏమీ బాధపెట్టకపోయినా— బలవంతము చేయుటము లేదుగదా' అని కొంతకాలంవరకూ సంతోషించింది. ఒకనాడు అతను రమారమీ రాత్రి పదిగంటలకు ఇంటికి చేరుకున్నాడు.

"భోజనం చేస్తారా" అని రమణి మామూలుగానే అడిగింది.

"భోజనమా! అహా—అహా—హాహా" అని వికటంగా ఒక్కమారు నవ్వాడు. ఆరోజున రమణి మామగారుకూడ ఇంటిలో లేరు. ఆ వికటాట్టహాసం రమణి కేమీ తెలియలేదు. కాని, అతను మరింత దగ్గర కొచ్చి—

'రమణీ! నువ్వు — నువ్వు ఎప్పుడైనా ఒక్కసారైనా...' అంటూ మీదికి వచ్చాడు. అతని నోటనుండి దుర్గంధము వెలువడింది.

"ఆ! అబ్బా! బ్రాండీ! తాగారా!" అని ఆమె అంటూంటే—

'బ్రాందీ! తాగితేనేమా! అహాహాహా' అని అంటే ఆమె మరింత బిక్కపోయింది. ఏంచేస్తాడో అని ఆమెకు భయం కలిగింది.

"మీరు తాగడముకూడా నేర్చుకున్నారా"

'ఊ! తాగడం — తాగడం అంటా వేమిటే గాడ్దీ! నువ్వు — తాగవ్వూ! అలాగే నేనూ తాగాను.'

'ఆ ఆ నే తాగుతానా'

"ఆ నువ్వూ తాగుతావ్. నీబాబూ తాగుతాడు. అందరూ తాగుతారు" అని అతను తూలుతూ తూలుతూ అంటుంటే ఆమెకు పట్టరాని కోపం వచ్చింది.

"ఛీ! నోటికి వంతవస్తే అంతా వాగుతారు. మీరు తాగడమే కాకుండా అందరూ తాగుతా రంటారూ"

'అదిగో! మాట్లాడుతున్నావు. నామాట కేమిటి చెప్పడానికి విలువ లేదు. నేను కృష్ణమూర్తిని నీ మొగుణ్ణి — తెలుసా"

"ఆ తెలుసును గాని — కొంచెము దూరంగా ఉండి కేకలు వేయండి."

'దూరంగా ఉండటం దేనికి నే నెవరినో చెప్పలేదూ! ఇప్పుడు నా స్వంతకాలంగురించి చెప్పుకుంటున్నా దానికి విలువలేదు. నువ్వు నా తృష్ణ తీర్చాలి" అంటూ ఆమెను చెయ్యి పట్టుకుని తన వక్షస్థలం మీదికి లాగాడు.

ఆమె విడిపించుకోవాలని పెనుగులాడింది కాని, లాభం లేక పోయింది. అతని గాఢాలింగనంనుండి తప్పించుకోవడానికి ప్రయత్నం చేసింది. ఇంతలోకే తలుపు తోసుకొని అతనితండ్రి లోపలికివచ్చాడు. అప్పటికి ఆ పరిమానము గడచినందుకు ఆమె సంతోషించింది. కృష్ణమూర్తి తండ్రి రామేశ్వరరావు — కొడుకుయొక్క తెలివితక్కువపనికి అసహ్యించుకుంటున్నాడు. ఎర్రగా ఉన్న కృష్ణుని కన్నులు చూశాడు. ఏమీ మాట్లాడలేక పోయాడు. మాట్లాడితే తనను కూడా కొడతాడేమో నని భయముండి పాయని. కాని, అతని మనస్సులో ఉన్న భీతిని కప్పి

పుచ్చుడానికి ఓమారు క్రిష్ణనివైపు తీక్షణంగా జూచి ఊరుకున్నాడు. క్రిష్ణమూర్తి ఆ గదిలోనుంచి మరోగదిలోనికి వెళ్ళిపోయాడు.

'తప్పతాగి వచ్చారండీ ఈవేళ' అని రమణి మామగారితో నిశ్శంకగా అంది. ఆమె మాటల కతనేమీ సమాధానం చెప్పలేక పోయాడు.

'నేనుకూడ తాగుతానట. మానాన్న తాగుతాడట. మీరు కూడానట' అని రమణి అంటే ఆయనకి చాల కోపం కలిగింది

'వెధవ తాగినవెధవ పేలడానికి ఏమిటి' అని పలికి 'భోజనం చేశాడా' అని తిరిగి అన్నాడు.

'ఆదేనండీ—భోజనం చేస్తారా—అని సవ్యంగా అడిగితే—భోజనమా!—అంటూ కొట్టడానికి వచ్చారు' అని ఆమె కంటనీరు తుడుచుకుంటూ అంది.

'పోనీలే రమణా' మామయని అలాగే పడివుండవలెను. తిండి తిప్పలుగా ఏమీ అక్కరలేదు వాడికి. వాడు వాడి మాయలో తేలుతూ—సారా కొట్టూ—బ్రాందీషాపూ—బాగుంటే చాలు వాడికి. ఇంత అన్నాన తినిపోతాడని అనుకోలేదు'

“మీరు భోజనం చేసారా”

ఆ! చెయ్యకేం! సరే, నువ్వూ చేసావా భోజనం చేస్తా మనుకుంటూ వారిద్దరూ భోజనాలు చేసి పడుకున్నారు రాత్రి. తాగివచ్చి తూలుతూ అలసిన క్రిష్ణ పడకకుముందే పవళించాడు.

ఇలాంటి సంఘటనలు రమణి ఆ ఇంట్లో చాలా చూసింది. ఓమాటు సరసయ్యగారుకూడా సినిమా చూసుకొచ్చాక తండ్రికి ఏ విషయమూ తెలియకుండా ఆమె కప్పిపుచ్చింది. రమణికి అన్నివిధాలా దుఃఖము ఎక్కువైయుంది.

ప్రేమించిన మోహనుని పొందలేక పోయింది. చేసుకున్న భర్త తన ప్రేమకు అర్హుడు కా డనుకుందామె. అందువలన ఆమెకు నిరంతరమూ దుఃఖం కలిగేది. ఇలా ఉంటుండగానే ఆమెను పుట్టినింటికి పంపించారు.

X

'ఏమే అమ్మా! సుఖంగా వున్నావా' అని సూరమ్మ కూతుర్ని చూడగానే అడిగింది.

'ఉన్నాను' అని ఆమె నిశ్శంకగా సమాధాన మిచ్చింది. కాని ఆమాటలో ఏ విధమయిన ఆనందమూ కనుపింపలేదు.

"అయ్యో! బాగా చిక్కిపోయింది నాతల్లి" అంది సూరమ్మ ముక్కుమీద వేలేసుకొని. ఇంతలోకి మోహన్‌రావు తన యింటి గుమ్మం యెక్కుతూ రమణివైపు పొక్కమారు చూచాడు. లోతుకు పోయిన కన్నులు, ఎండిపోయి వాడిపోయిన చెక్కిళ్ళు వెలవెలబోతూ రమణిముఖము చూచి నిశ్చేష్టితుడై పోయాడు. అలాగే నిలబడి చాలసేపు చూశాడు. రమణి అతని ముఖంలోకి చూసింది. నిస్పృహ చెందింది. అతని ముఖములో పూర్వపు కాంతిలేదు. ఆనందమూ లేదు. పెరిగిపోయిన క్రాపింగు—యెండిపోయిన శరీరం—మాసిపోయిన బట్టలు చూచి బి. ఏ. చదివిన మోహను డితడేనా అనుకుంది. తల క్రిందికి దించేసుకుంది. చెర చెరా మోహన్ లోనికి నడచిపోయాడు. రమణి రావడం యిరుగు పొరుగు అమ్మలక్కలందరూ చూచారు.

"ఎంత యెండిపోయావే రమణీ" అని దవడలు నొక్కుకుని అంది ఒకయిల్లాలు.

"మామగారు సరిగా భోజనమైనా పెట్టలేదు గాబోలు—" అని మరియొక్కతె అంటే—

"మామగా రేమంత లేనివాడు కాదమ్మా—ఈమెకు తినడం చేతగాదు అనండి' అని మరో పడుచు అంది.

"ఏమైతేనేం పిల్ల చిక్కి శల్యమైపోయింది పాపం" అని మరి యొక వృద్ధ ముత్తైదువ అంది. ఆవిధంగా అందరూ తలోవిధంగానూ అనుకుంటుంటే రమణి లోపలికి పోయింది.

ఆమెతోనే సూరమ్మకూడ లోపలికి వచ్చేసింది.

"ఏమే రమణీ! ఏమన్నా బెంగపెట్టుకున్నావా ఏమిటే"

"ఎవరికోసం బెంగపెట్టుకోవాలే! నీపిచ్చిగాని"

"బెంగపెట్టుకోడానికి ఎవరికోసమైతే నేం"

"నే నెవరికోసమూ బెంగపెట్టుకో లేదు"

"ఇంత చిక్కి శల్యమైపోయా వేమిటే పిచ్చితల్లీ"

"నే చిక్కిపో లేదే"

"చిక్కిపోకపోవడ మేమిటే! మనిషి సగమైపోతేను" అని సూరమ్మ దవడలు నొక్కుకుంది.

ఇంతలోకి నరసయ్య వచ్చి—

"చిక్కి పోదూ బెంగ పెట్టుకుంటే" అన్నాడు.

"బెంగపెట్టుకో లేదట" అంది సూరమ్మ.

"బెంగపెట్టుకోకపోవడ మేమిటి! కృష్ణయ్య రోజూ తాగివచ్చి చావగొట్టేవాడు."

"ఆ! ఆ! పిచ్చితల్లి ఇంతా చెప్పలేదేమే! ఎందుకు కొట్టడం"

"ఒళ్ళు తెలియకుండా తాగినవాడి కేమిటి"

"ఇదంతా మీ కెల్లా తెలిసిందీ" అని సూరమ్మ అడగ్గా—

"ఇవంటే పిచ్చిపిల్ల గనక ఏమీ చెప్పకుండా ఊరుకుందిగాని ఇరుగు పొరుగు ఊరుకుంటారా"

"ఏమని చెప్పారు"

"మీలాంటి పెద్దవారు యితని కెందుకు పిల్ల నిచ్చారండీ! ఒట్టి తాగుబోతు—అలాయి—ముండల ముఠాకోర్! రామ - రామ! పిల్లని రోజూ చావగొడతాడండీ" అని చెప్పారు.

'పెద్దముండావాడు. మామగారెలా ఊరుకున్నారూ'

'ఊరుకోక ఏంచేస్తాడు! ఏమన్నా అంటే అయ్యన్నికూడా నాలుగు వాయిస్తాడట.'

'రామ! రామ! పెంచి పెద్దవాణ్ణి చేసినందు కాయనని కొట్టడమా! చేసుకున్నందుకు పెళ్ళాన్ని కొట్టడమా! హారి! హారి! ఈసారి మనయింటికి రానీయకండి, సంగతి కనుక్కుంటా' అని మాచమ్మ పట్టలేని ఆగ్రహంతో అంటుంటే—

'మన కెందుకు? ఏదో పడుస్తాడు! మన పిల్లని పట్టుకు కొట్టక పోతే అంతే చాలు' అని పరమయ్య అన్నాడు.

'ఇంత దరిద్రం మొదట తెలిస్తే రత్నంలాంటి పిల్ల నిద్దుమా'

'అయ్యోయ్యో! ఇదంతా మన కర్మం—దాని కర్మమూను. నే మొదటే విన్నానీ సీ మీలాంటివా డని—'

'అలాంటప్పుడు తెలిసుండీకూడా యెందుకు చేసారండి! మరో సంబంధం—మరో సంబంధం—ఎక్కడా దొరక లేదటండీ మీకు' అని ఆమె విచారంతో అంటూంటే—

'ఇదంతా నా తప్పు కాదే! కర్మం! కర్మం! మన కర్మం! దాని కర్మం'

'మీరుచేసే కర్మం—కర్మం అంటే లాభ మేముంది'

'కాదే అప్పల్లయ్యశాస్త్రిలో ఈమాటే అంటే—'

'ఏమాట'

'పిల్లకొంకతా ఆకతాయిగా తిరుగుతూంటాడటగాదా? అని అడుగుతే—రామరామ అటువంటి దుర్వ్యసనాలు కనీ వినీ ఎరుగడండీ అని పుల్లయ్యశాస్త్రి చెప్పాడు'

'వాట్టి వొంగదుండావాడండీ! మన కెల్లా దాపురించాడో కని గాడిలాగ! వాడి కెవరూ ఆడపిల్లలు లేరూ! వాళ్ళనే ఇచ్చి పెళ్ళి చెయ్యలేకపోయూరు' అని సూరమ్మ విచారంతో అంటుంటే—

'జరిగిపోయినదానికి ఎంతగా విచారిస్తే ఏంలాభముంది' అని నరసయ్య వేదాంతవాక్యం చెప్పారు.

'అసలు దాని కాపెళ్లి ఇష్టముందో లేదో మీరు అడగనైనా అడిగారా మీకు వచ్చిందిగాదా అని చేసియ్యడమూ'

'నువ్వడిగావా'

'నే నడిగిన ప్రయోజనం?' వస్తుంటే నా మీద గంతులెయ్యడానికా?' అని సూరమ్మ అంటే నరసయ్య మాటలాడకుండా అక్కడి నుంచి వెళ్ళిపోయూరు.

రమణి మరల పూర్వగాదంతా ఒక్కమాటు అప్రియుల్నంగా జ్ఞప్తికి తెచ్చుకుంది. తల్లిదండ్రులు చేసిన దన్యాయ మని ఆమె కది వరకే తెలుసుకాని, అప్పటి పరిస్థితిలో ఆమె ఏమీ మాట్లాడలేక పోయింది. ఇవు డామెకు మనసు నొచ్చినమీదట హృదయదార్భల్యం ఎక్కువయింది. మోహన్—మోహన్—అని ఆమె హృదయం పరితపించింది.

'నాన్న సంటావుకాని, నీ బుద్ధి ఏమయిందే అమ్మా! నువ్వు మాత్రం అతన్ని మరిచిపో—చక్కని స.ఒ.ధం—ఎంతో బాగుంటాడు—అని చెప్ప లేదూ! ఆ బాగు ఇప్పుడు కనిపిస్తోంది. ముందు ముందింకా కనిపిస్తుంది.' అని రమణి అన్నమాటలకు సూరమ్మ శిరసు వాల్చేసింది.

'అయిపోయిం దేదో అయిపోయింది. ఇంక ఊరుకో రమణి! అన్న మాటలు రమణి కెక్కడ్నించో నెమ్మదిగ వినిపించాయి. ఆ దేదో మహామాయ అనుకుని ఆమె కంగారుపడి నాలుగువయిపులా కలయజూచింది. ఆమె కేమీ కనుపించ లేదు. సూరమ్మ భోజనాలకు పిలవగనే వా రందరూ వెళ్ళిపోయూరు.

"ఇల్లంతా ఖాళీగా ఉంది. ఇంట్లో అలికిడి ఉండటమూ లేదు.

మా నాన్నగారు చాలా ముసలివారు. ఎంతమాత్రము పని చెయ్యలేరు. నీ కా పని ఎక్కువగా ఉంటూంది. అందుచేత ఇంట్లో వంటా—వార్పు రాలకు కొంచెం ఇరకాటంగా ఉంది. మీరు రమణిని తీసుకొని వెళ్ళి దగ్గర దగ్గర ఇరవై రోజు లయినది. కనుక నేను మళ్ళీ బుధవారం వచ్చి తీసుకొని వెళ్ళదలచితిని.

ఇట్లు,

మీ అల్లుడు—

కృష్ణమూర్తి'

అని వ్రాయబడిన ఉత్తరం రమణి చదువుట ముగించగానే సూరమ్మ—

'ఎంత శాంతమూర్తిలా వ్రాశాడు! చూసేవాళ్ళకి చాలా పెద్దమనిషిలా కనుపిస్తాడన్నమాట. అందుకే మీ రింత సులాగ్గా టోపీలో పడ్డారు' అంది దానికి సరసయ్య—

'పూర్తిగా సూటు వేసుకుని—హేటు పెట్టుకుంటాడు—ముఖాని కేదో కొంచెం రాసుకుంటాడనుకుంటాను. మాట్లాడడం చాలా నెమ్మదిగా మాట్లాడతాడు. పెద్దమనిషి కుండవలసిన లక్షణాలన్నీ ఉంటాయి ఉన్నవల్లా తాగుబోతు—ముండా—జూదమూ'

"ఇంక లేని దేమిటి? ఉండవలసినవన్నీ ఉండనే ఉన్నాయి" అని సూరమ్మ అంది.

"అసలాయన మంచివాడే కాబట్టి వేమీ యెరగడట— అయితే దుస్సహవాసాలు చేసి చెడిపోయాడట"

"అందరూ అలాగే అంటారు. మా అబ్బాయి మంచివాడే కాని, ఆ తుంటరివెధవలతో తిరిగి పాడైపోయాడనే అంటారు" అని తిరిగి సూరమ్మ పలికిన మీదట—

"అలా అనకపోతే మా అబ్బాయి ఒట్టి చవట అని ఏ తల్లి దగ్గరలూ అనరు" అని నరసయ్య అన్నాడు.

'అయితే బుధవారం తీసుకుపోతాడన్నమాట"

"తీసుకెళతానని రాశాడుకదూ! తీసుకెళతాడు"

'పాపం! మళ్లీ నా తల్లి ఆ నరకకూపంలో పడిపోతుంది.' అని సూరమ్మ విచారంతో అంది.

'ఇంక దాని ఖర్మమే అంతే. దానికి మనం ఏం చెయ్యగలం'

'ఇవ్వాళ దానికో రెండు చీరెలూ—అల్లుడిగారికో జామారూ తీసుకురండి.'

'తీసుకొస్తాను.' అంటూ నరసయ్య అక్కడ్నించి అవతల కెళ్ళిపోయాడు.

'అమ్మాయీ! రాత్రిళ్ళు ఇంట్లో ఉండడేమిటి?'

'ఉండరు.'

'మరెక్కడికి పోతూంటాడు?'

'ఆ దిక్కుమాలిన రాజమండ్రిసిండా భోగంముండలే కదా!—'

'ఇంట్లో పెళ్ళాముండగా అదేం తెగులు?'

'అసలాయనకీ నాకూ పడదమ్మా?'

'ఏం! ఎందుకు పడదే!'

'ఆయన్ని చూస్తేనే నాకసహ్యం. ఎప్పుడూ ఆ తాగుడూ—సిగరెట్లూను వెధవకంపు కొట్టుకొంటూ'

'పోనీ ప్రియంగా ఉండి చూస్తే ఏమైనా మారతాడేమో చూడకూడదూ?'

'మూర్పించాలన్న ఉద్దేశమూ లేదు నాకు'

'అలా పాడయిపోతూంటే చూస్తూ చూస్తూ ఊరుకుంటావా!'

'ఎవరి కర్మం వారిది. నే నేం చెయ్యను?'

'అంత బరి తెగించిపోతే ఏం చెప్పగలం!'

'అందుకనే నిన్ను చెప్ప మన్ని నేనడగ లేదు.'

'అయినా కాకపోయినా—పెంకితనమూ—మొండితనమూ నీకు శాస్త్రి. దానికి సాయం ఒకరిమాట లక్ష్యపెట్టక పోవడము'

"పుట్టింటి కొస్తే ఈ సాధింపులూ—అత్తింటి కెడితే చావు దెబ్బలూ—బ్రతకడం మహా కష్టమయిపోయింది. నాకు" అని రమణి విసుగ్గా అంది.

'పోనీలేవే, నే మాట్లాడే మాట్లాడను—నీ మంచికి చెప్పినా సాధింపే అయితే ఎలా చచ్చేది?'

'ఎలాగా చావొద్దు, బ్రతికే ఉండు.'

'అత్తగారు లేదు కానీ—ఉంటే, ఇంకా ఎంత విసుక్కుందువో నే నా తల్లీ!'

రమణి మాట్లాడ లేదు.

"నీకు మీ ఆయనకీ పడకపోవడ మెందుకొచ్చింది?"

'ఆ సంబంధం మొదటినుంచీ నా కిష్టం లేదుగనుక.'

'దీనికి మోహన్ తోటి సంబంధం కారణమా'

'అయి యుండవచ్చును.'

'ఇంత తెగువా! ఎంత మొండిసమాధానం! ఆ ప్రయ్యేండ ఏమ్చుట. ఆ ఉండడా లేమిటో మీ నాన్నగారు రానీ తెలుస్తుంది.'

'తెలిసే దేమిటే. నా కిష్టంలేని సంబంధం చేసి రానీ—నాన్నతో చెప్పినా సరే—మరెవరితో చెప్పినా సరే!'

'ఎవరితో చెబితే నీకేం!—చుచ్చుచ్ చ్చుచ్చ్—ఈ రెండు నెలలోనే యింతలేసి మాటలు నేర్చుకున్నావు కానీ—ఇంతక్రితం ఎవ్వడైనా ఇంత తెలివుందా!'

'పరిస్థితులనుబట్టి మనుష్యులూ మారుతుంటారు.'

"చదువుకున్నందుకు కూడా ఏం పోలేదు. అమ్మ నదిరించ—పెంకుల్ని దూషించ—ఇంకేం లేదూ"

"మొగుడు డిఖ లేనం!—మా ఇంటి లేనం!—సరిగ్గా ఉండక పోయిన తరువాత ఎవరైనా ఒకటే" అని దురుసుగా మాట్లాడడం మొదలెట్టింది రమణి

ఇంతలో సరసయ్యగారూ బజారు—చీరెలు—పట్టుకొని వచ్చాడు

"చూశావటే! ఈ విచిత్రం—

"ఏం విచిత్రమే—ఏమిటి" అని సరసయ్య అడిగాడు.

'ఏమి ఏమిటో దీని కెవరి లక్ష్యమూ లేకుండా పోయింది! అటు మొగుడు లేకా లేకా—ఇటు మీరా లేరా నా లెక్కా అంతకంటే లేదు గారాబంగా—'

'ఊమ్! ఆగు అక్కడితో జట్కాలో అల్లుడిలా గుంది వస్తున్నాడు' అని సరసయ్య అనగా—

'రానివ్వండి. సంగతంతా కనుక్కుందాం'

"ఏమీ వద్దు బాగుండదు"

అంతలో క్రిష్ణమూర్తి జట్కా దిగివచ్చి—

'నమస్కారమండి మామయ్యగారూ' అన్నాడు చిరునవ్వు నవ్వుతూ—

'రావోయ్ క్రిష్ణమూర్తి. రా లోపలికి రా' అని నవ్వుతూ అల్లుణ్ణి ఆహ్వానించింది—కూతుర్ని దాటి—

'రమణా! నీళ్ళు తీసుకురామ్మా కాళ్ళు కడుక్కుందుకు' అని సరసయ్యగారనగానే రమణి నీళ్ళు తీసుకొని వచ్చి భర్త కందించింది.

'అబ్బా ఏం వినయం. ఎంత గౌరవంగా నమస్కరించాడు' ఎంత పెద్దమనిషిలా మాట్లాడుతున్నాడు! పెళ్ళాం నెవ్వడూ ఏమీ అననట్లు' అని సూరమ్మగారు తనలో తానే ఆశ్చర్యపోయింది.

రమణికి తెలుసు అత నలాగే సంచరిస్తాడని. అందుచేత ఆమె కేమీ ఆశ్చర్యం కలుగ లేదు.

ఆ ప్రక్క డాబాగుమ్మంలోంచి మోహనరావు ఫుల్ సూటు వేసుకుని దిగుతుండగా క్రిష్ణమూర్తి అటుకేసి ఒక్కమారు ఈర్ష్యగా జూచి—గుమ్మంతలుపుదగ్గర నిలుచున్న రమణివైపు మరోమారు తీక్షణంగా జూచి తన బూటుకాలు చప్పుడుచేస్తూ లోపలకు నడిచి పోయాడు.

అతను మంగళవారం సాయంత్రం వచ్చాడు. బుధవారం ఉదయం ప్రయాణసన్నాహమైనాడు. రమణి తన బట్టలు-వగైరాలు సర్దుతూంది. తను చదువుకున్న రోజులనాటి అలమారుకూడ ఓసారి తెరచి ఏవేవో సామానులు సర్దుతుంది. ఇంతలో ఆమె చూడకుండానే ఒకఫోటో అలమారులోనుంచి పడిపోయింది. ఆఫోటో చేరువలో నున్న మూర్తి తీసి తన కోటుజేబులో పెట్టాడు. రమణి ఇదేమీ గుర్తించలేదు. ఆ ఫోటోలోనున్న వ్యక్తి—తాను నిన్న వస్తూయున్న వ్యక్తి ఒకరే నని మూర్తి గ్రహించుకున్నాడు. అసూయతో ఆ ఫోటోకేసి తీక్షణంగా జూచాడు. బండి తీసుకొచ్చాడు.

'వస్తానండి మావయ్యగారూ'

"బండి తీసుకొచ్చేశా వేమిటోయ్ అప్పుడేను'

"తీసుకొచ్చానండి" అని మూర్తి చెప్పగా — ఉండబట్టలేక సూరమ్మ—

"ఏమిటోయ్! క్రిష్ణమూర్తీ! నువ్వా పిల్లని మధ్యమధ్య కొడుతూంటావు కేమిటి? అని నిర్భయంగా అడిగింది.

"అబ్బెబ్బే! లేదండీ' అని క్రిష్ణమూర్తి నెమ్మదిగా అన్నాడు.

'ఏం లేదో ఏమిటో కుర్రపిల్ల—' అని అంది.

'అతనికి తెలీదేమిటి జాగ్రత్తగానే చూస్తాడు' అని నరసయ్య చెప్పాడు.

"వస్తానండి" అంటూ మూర్తి రమణికేసి చూసి—

'ఇం కెక్కు' అన్నాడు.

"వస్తానే అమ్మా—వస్తా నాన్నా" అంటూ రమణి బండెక్కింది. క్రిష్ణమూర్తి బండి ఎక్కాడు.

"వెళ్లి రండి నాయనా" అని అంటూండగానే జట్కా బయలు దేరింది.

'పిల్లని పట్టుకొని చావగొడుతూ—అబ్బెబ్బే ఏమీ ఎరగదండీ— అని ఎంతశ్రద్ధగానో సమాధానం చెప్పాడు. పచ్చి అబద్ధాలకో రన్న మాట లక్షణాలు చాలా మంచివే"

అని సూరమ్మ అంటూ, నరసయ్యతో పాటు లోనికి పోయింది జట్కాబండి సాగిపోతోంది బ్రిడ్జిమీదనుంచి రమణి అతన్ని మాట్లాడ గంలేదు. అతను ఫోటో జేబులోంచి తీసి ఆ ఫోటో చూస్తున్నాడు. రమణి అతనికేసి చూడలేదు. రమణికేసి చూశాడు తీక్షణంగా—

'ఇదుగో! ఏయ్! ఇలా చూడు—' అన్నాడు రమణితో.

'ఏమండీ'

ఏమిటా విసుగు'

"ఆ పిలవడ మేమిటి?"

"ఏ మని పిలవాలి"

'నాకు పేరు లేదా! పేరుపెట్టి పిలవా లని అనేకసార్లు చెప్పా'
అని రమణికూడా తీక్షణంగానే జవాబు చెప్పింది.

'ఈ మొండితనమూ—బింకమూ ఎందుకు లేగానీ—ఇలా చూడు'

'ఎందుకో చెప్పండి'

'ఇలా చూడమంటే'

'ఎందుకో చెప్పమంటే—'

"ఏమిటి నీ మొండితనం! ఇలా తిరగమంటే?" అని కోపంగా అంటు ఆమెను గడ్డంపట్టుకుని గట్టిగా తనవైపు తిప్పాడు. ఏమిటా సల్లాపా లనుకుంది. చురచురా చూసింది. కాని అతనిచేతులో ఉన్న ఫోటో చూడగానే నివ్వెర పోయింది. ఆమెకు ముచ్చెమటలు పోసాయి. ఆమె దేహం కంపించిపోయింది.

ఆ ఫోటో నామెకు చూపుతూ—

"ఏయ్! ఇలా చూడు సరిగా—ఈ ఫోటోలో ఉన్న వ్యక్తిని నీ వెరుగుదువా?"

"ఎరుగుదును"

"ఎవరో తెలియపరుస్తావా?"

"తెలియపరచడాని కేముంది? అతడు మా ఇంటిప్రక్కనే ఉంటూన్నా రబ్బాయి"

'పేరు తెలుసా!'

"పేరా అది అతని ప్రక్కనే ఉన్న బి. ఏ. పట్టామీదే ఉంది"

"ఈ ఫోటో నీ దగ్గర కెలా వచ్చింది!"

"అది నా దగ్గర లేదు."

'నీ దగ్గర లేపోతే నీ బట్టలున్న అలమారులో కెల్లా వచ్చింది'

"మా పెద్దతమ్ముడికి అతనికీ స్నేహం."

"అయితే ఆ అలమారులో కీ ఫోటో రావడానికి కారణం?"

'ఆ అలమారులో ప్రత్యేకం నా సామానులేదు. మా తమ్ముళ్ళ తాలూకు సామాన్లు కూడా ఉన్నాయి.'

'అయితే నువ్వు చీర లాగుతూన్నప్పుడే ఎందుకు పడాలి?'

'ఏమో! ఎప్పుడు పడిందో నాకు తెలియదు. పడిందో లేదో కూడా నాకు తెలియదు.'

"అయితే ఈ ఫోటో మీ తమ్ముడి పుస్తకాలలోంచిదేగాని లాగానవవుగదా'

"చూడందే ఎలా చెప్పగలను"

'హూ! రంకు నేర్చినమ్మ బొంకు నేర్వదన్నట్టు ఎన్ని అబద్ధాలయినా జంకులేకుండా చెప్పగలవు'

'ఎన్ని చెప్పినా మీకు అందనులెండి.'

"షటప్! అనవసరంగా పేలుతున్నావు' అతను గర్జించి పలికాడు

ఆమె మాట్లాడలేదు;

"అయితే నువ్వీ యువకుని ప్రేమించలేదన్నమాట'

"ఇపుడు ప్రేమించడం లేదు'

'ఒకప్పుడు ప్రేమించావన్నమాట'

'చాలకాలం క్రిందట ప్రేమించి ఉండవచ్చు'

'ఛీ కులటా ఇంత తెగించి సమాధాన మిచ్చావు'

'ఎంత కులటనైనా మీ......'అని ఇంకా ఏదో అనబోతుంటే ఆమె చెక్కిలిమీద—

"ఫట్' మని తగిలిం దొక లెంపకాయ. ఆమె ఎంతమాత్రం చెక్కు చెదరలేదు. ఆమె నునుచెక్కిలి ఎర్రగా కందిపోయింది. కొట్టినందుకు కాతడు పశ్చాత్తాపము నొందనూలేదు.

"ఇప్పటికైనా నే నడిగినవాటికి సరియైన సమాధానము లిస్తూండు"

"నే నెప్పుడూ సరియైన సమాధానాలే ఇస్తున్నాను. అర్థం చేసుకోలేకపోతే అది నా తప్పు కాదు."

"ఊ!—అక్కడికో అప్పుచెయ్యి" అని శాసించి తిరిగి ఈ విధంగా ప్రశ్నించాడు.

'మన పెండ్లయి ఎంత కాలమైందో నీకు తెలుసా?'

'నాలుగు మాసాలు'

"నాలుగు మాసాలలో నువ్వు నా కొక్కనాడైనా భార్యలా ప్రవర్తించావా?"

"లేకపోవచ్చు"

'వచ్చు—చచ్చు—అనకు సరిగ్గా టక్కున సమాధానం చెప్పాలి'

'ఒక్క క్షణంకూడా ప్రవర్తించలేదు.'

"కారణం?"

'ఊహించుకోండి'

'నువ్వా మోహానుని మోహించావనుకుంటాను.'

"అటువంటి తప్పేమీ లేదు."

"ఒకప్పుడుండే దన్న మాటేగా"

"ఆ సంగతన్నిటికంటె ముందుగ అంగీకరించా"

'ఛీష్! మరిచిపోయా—అయితే నే కురూపినా?'

"అలా అనడాని కవకాశమూ లేదు"

"సెహభాష్! ప్రేమించినా ప్రేమించకపోయినా ఆమాట ఒప్పుకున్నావు. అయితే నువ్వు నన్నెందుకు ప్రేమించడము లేదు?"

'కారణం మీకే తెలిసుండాలి.'

'క్షమిస్తావా? నా కంత తెలివి లేదు. సెల విప్పించు.'

'తాగుబోతుల నే స్త్రీ కూడా ప్రేమించదు.'

'నువ్వెన్నన్నా పడి ఊరుకుంటున్నా—ఆ మాట మాత్రం అంటే ఊరుకోను. నువ్వు ప్రేమించకపోతే నీ కర్మం. అందుకు నేనేమీ అనను. నన్ను రాజమండ్రి—రాజమండ్రి అంతా ప్రేమిస్తుంది.

"రాజమండ్రి అంతా అంటే రాజమండ్రిలో ఉండే కులట లందరూ" అని మీ భావమా?

'ఛీ గాడిదీ! నువ్వు కుంటవు గాని అందరూ కులటలు గారు'

"ఎల్లాగైనా భయం లేదు."

"ఆహా! సతీమణి భర్త ఆజ్ఞలన్నీ శిరసా వహిస్తున్నావు. తకి మని సమాధానం చెప్పమంటే అలాగే చెబుతున్నావు. కానీ, ఇలా ఎంతకాలం చెప్పగలవు? మీ మామయ్య బ్రతికి ఉన్నంతకాలం— తరవాత మీ పుట్టిల్లుండనే ఉంది"

'అంతవరకూ కూడ అవసరము లేదేమో'

'అయ్యో! ఎంతమాట? తప్పకుండా కావాలి—నువ్వు నన్నెందుకు ప్రేమించడం లేదూ?'

'చెప్పాగా! మీరు తాగుతారు.'

'మానేస్తే ప్రేమిస్తా వన్నమాట'

"మీరు మానెయ్యనూ లేరు—"

'నువ్వు ప్రేమించనూ లేవు. అంతేకదూ?— సెహ్బాష్! షేప్— అందుకనే—తాగేవారిని ప్రేమించ నని సమాధానం చెప్తుంటావ్. ఇంతలో గోదావరిస్టేషనులో బండి ఆగింది.

'రమణీ! రమణీ!!—నీ సమాధానా లెంతైనా బాగున్నాయి. బండి దిగు—కాని, ఒక్కటి చెప్పేస్తున్నా. నువ్వు నా భార్యవు కాదు— నేను నీ భర్తను కాను. మనిద్దరికీ మా ముసలాడే లంకె తెలిసిందా? ఊ!—ఊ! మరో విషయం! ఆ మోహన్ గాడ్ని తీసుకొచ్చి ఇంట్లో పెట్టుకుంటానన్నా నా ఆటంకం లేదు.' అంటూ ఇంటి ముఖంగా జట్కామీద సాగిపోతూ రాఘవులు

౭

'రమణా! అమ్మా—కాసిని మంచినీళ్ళు తెచ్చిపెడుదూ' అని జ్వరంతో పడుకున్న కామేశ్వరరావు అడిగ్గానే రమణ మంచినీళ్ళు తీసుకెళ్ళి యిచ్చింది.

ఆయన మంచినీళ్ళు త్రాగి

ఇంతకాలంనుంచీ కొట్టుగుమస్తాగా పనిచేసాను. నా సొమ్ము కూడ పెట్టి యిల్లు కట్టాను. ఆ రెకరాల పొలము కొన్నాను. పేరుప్రతిష్ఠ లున్న కుటుంబం. ఈమూర్ఖుడివల్ల చెడిపోతోంది ఇంకాముందుముందు మరీ చెడుతుంది. ఒట్టిచపట, తండ్రిని కొట్టా—భార్యను కొట్టా—ఇలాంటి వాళ్ళకు కాళ్ళు, కళ్ళు ఉంటాయా! అనుభవిస్తాడు అని అంటుంటే రమణి—

"పడుకుందురూ నాన్నగార్లూ—అప్పుడు తొమ్మిది దాటింది.'

'అమ్మాయ్—రమణా—నాకింకా రంతేదుకమ్మా—ఉహూం! రాను. వాడికి నా ఆస్తి కానీ దక్కకుండా చేస్తాను. కాగితమూ కలమూ ఇలా తీసుకురా రమణా" అన్నాడు.

రమణ కాగితమూ కలము అతని కందించింది.

'రమణా—దగ్గర దగ్గర డెబ్బైయేళ్ళు వయసు నాకు. ఇప్పుడీ మలేరియాజ్వరం వచ్చింది. ఇక నాకు బ్రతుకుపై ఆశలేదు'

'ఇప్పుడటువంటి మాటలెందుకులెండి—'

'తప్పుడుమాటలు కావు. ఎంతకాలమని బ్రతుకుతాను? ఊ ఊ" అంటూ పుస్తకం ఒత్తువుంచి వ్రాయడం మొదలుపెట్టాడు.

నా స్వార్జితం ఆరు ఎకరాల భూమి పెనుగొండదగ్గరది—రాజమండ్రి దానవాయిపేటలోని డాబా నాకోడలు రమణికి సర్వహక్కులతోనూ యిచ్చివేస్తున్నా.

పేరుగల కుటుంబములో జన్మించి దుర్వ్యసనాల కలవడుచుకొన్న నా కుమారుడు క్రిష్ణమూర్తికి నా స్వార్జితముపై ఏ విధమైన అధికారమున్నూ లేదు. నా పిత్రార్జితం నాలుగెకరాలు అతనికి చెందుటకూ ఈ ఏర్పాటు చేయడమైనది

ఇట్లు,
వాలిశెట్టి కామేశ్వరరావు.

అని వీలునామా వ్రాసి రమణి చేతిలో పెట్టాను. భద్రపరచవలసిందని హెచ్చరించాను. రమణి అవిధంగానే ఆ ఉత్తరం దాచింది. రెండవప్రతి అతని తలక్రింద ఉంచుకున్నాడు.

"రెండురోజులనుంచి కంటికి కనిపించడం మానేశావు. ఎలా యిలా తిరుగుతున్నావు" అని ఆయన అంటుండగానే మూర్తి లోపలి ప్రవేశించాడు.

"ఏరా రెండురోజులనుండి రావటం మానేశావేం"

"కారణం చెప్పాలనుకున్నాను—ఇప్పుడే మాటదిపోయా"

"ఎవరటివాళ్ళయినందుకు ప్రక్షాళం మనిగా" అని తన చేతిలోని కాగితం అతని కందించాడు.

తెల్లవారింది. చుట్టుపక్కలవారందరూ మూగారు.

"పెద్దవాడు—పుణ్యాత్ముడు చనిపోయాడు" అనుకున్నారు. అతని మరణానంతరం జరుగవలసినవన్నీ యథావిధిగా జరిగాయి. కొవ్వూరునుంచి సరియయ్యగారుకూడా వచ్చారు. ఆ పదిరోజులూ రాజమండ్రిలో ఉండి తిరిగి వారి ఊరికి వెళ్ళిపోయారు.

కృష్ణమూర్తి తిరిగి యథాప్రకారంగా ప్రవర్తించడము మొదలుపెట్టాడు, అతనిని ఎవరూ అడ్డలేరు. బ్రాందీబుడ్లు యింట్లోకికూడా ప్రవేశించాయి. తాగుడు మితిమీరిపోయింది. జూదానికి అడ్డులేకపోయింది తనకు రాసిచ్చిన నాలుగెకరాలభూమీ ఐదువేలరూపాయల

కమ్మి నేశాడు. వారాని కొక్క రోజయినా యింటికి రావడము మాని వేశాడు.

ఒకరోజు రాత్రి సుమారు తొమ్మిదింటికి కిల్లు చేసుకున్నాడు. "ఏయ్" అని కేక వేశాడు రమణిని. తలుపు తెరచింది. పులిలా లోనికి ప్రవేశించాడు.

"ఏదీ కొంచెం బ్రాంది పొయ్యి అంటూ చేతిలోని గ్లాసు డ్రాయరుమీద ఉంచాడు. ఆ డ్రాయరుమీదనే రెండు బ్రాందీబుడ్లు వున్నాయి.

గ్లాసు బల్లమీద పెట్టలేనిస్థితిగా ఉండికూడా—కుర్చీలో కూర్చో లేని మైకంతో వుండికూడా—ఏం మాట్లాడుతున్నాడో తనకే అర్థంగాని స్థితిలో వుండికూడా బ్రాందీ-బ్రాంది అని కూస్తున్నాడు అని రమణి ఆశ్చర్యపోయింది.

'ఏమిటే ఆలోచిస్తున్నావు - బ్రాందీ పొయ్యమన్నా వినిపించ లేదూ-యిలా పొయ్యి—'

'భోజనం చెయ్యరూ' అని రమణి అంటుంటే—

'ఉష్-ఏమిటే అంటున్నావు-భోజనమా! - నే అడిగిన దేమిటి - నువ్వనే దేమిటి'

• "భోజనం చేస్తారా"

'ఓసీ నీ - భోజనగూ - అంటే అన్నంకదూ - ఊ, తీసుకురా ఆకులో పెట్టి-ఈబల్లమీద తింటా-' అంటుంటే భోజనం తీసుకుని రావడాని కామె లోనికి పోతుంటే—

'నాన్ సెన్స్-ముందు బ్రాందీపోసి మరీ అన్నంపెట్టు గ్లాసునీళ్ళా లేందే అన్నం పెడతారటే—

"రెండూ తీసుకొస్తానండి'

'అలాకాదు. నేను మంచినీరు త్రాగను. అందుచేత బ్రాందీ త్రాగుతా' అని అత నంటే ఇవ్వకపోతే త్రాగుడు మైకమ్మీద తన్నా డేమో అన్న భయంకొద్దీ బ్రాందీ-గ్లాసులో పోసింది వణికే చేత్తో.

'శెబాష్ - నువ్వే పతివ్రతంటే - బలే పతివ్రతవే - మొగుడికి బ్రాందీ పట్టిస్తావా! తాగొద్దని చెప్పొద్దా' అని అతను మైకంలో పేలుతూంటే—

'మీరే—కదండీ—పొయ్యమన్నారు' అని వణికే కంఠంతో రమణి అంటే—

'పొయ్యమంటే—పోసెయ్యడమే! ఒద్దు—తప్పు – అని చెప్ప ఖర్లేదూ?—'

"పొయ్యకపోతే మీరే కొడతారుగదండీ!"

"నాన్‌సెన్సు! నువ్వు ఒట్టి దొంగముండవే!—ఎత్తులు నేర్చిన నెరజాణవి"

"మీరు ఎవరితో తిరుగుతున్నారో వాళ్ళు నెరజాణలు. నేను— అని విసుగు కలిగి పల్కుతూంటే—"

"ఆసి నీ దుంప తెగా! ఎదురుచెబుతున్నావ్! భర్తని గౌరవ ముండొద్దూటే!—ఇంత నిర్లక్ష్యమా!" అని అతను తీక్షణంగా అంటే.

'ఇంతకీ మీరు భోజనం చేస్తారా!— చెయ్యరా!' అని ఆమె కూడా తీక్షణంగానే అంది.

అత డామెను కొట్టా లని లేచాడు. కాని, త్రాగుడు మైకంలో కుర్చీ కాలితో తన్నేసి—అతను ముందుకు పడిపోయాడు, కుర్చీ అతనికి తగిలింది. నుదుటనుంచి రక్తంకారింది. ఒళ్ళు తెలియకుండా కూలి పోయాడు.

◆ ◆ ◆ ◆ ◆ ◆

నాలుగురోజులయింది దెబ్బ బాగా నయమైంది.

'ఇదుగో! ఏయ్!—ఇలా చూడు! ఓ వంద రూపాయలు కావాలి'

'మీ తాలూకు డబ్బేమీ లేదు?'

'ఈ ఇల్లు నాది. ఇందులో ఉన్న సామానూ నాది. నా తాలూకు డబ్బేమీ లే[illegible]!'

'అవును. మీ తాలూకు డబ్బేమీ లేదు.'

"పటక్"

"అనవసరం"

'అవసరం. ఈ పిలుపు[illegible] [illegible]వండి'

అది అతడు సా[illegible]గా చెప్పాడు.

'అయితే నా తాలూకు డబ్బేమీ లేదన్నమాట'

'అన్నమాటే!'

'ను వ్వేమీ ఇవ్వ[illegible]'

'ఏమాత్రమూ [illegible]'

'అల్లా [illegible] పిలుస్తాను.'

'పిలుపు లేకపోవడ[illegible] నే [illegible]'

'ఎందుకయ్యా?'

"ఎందుకేమి[illegible]"

"నా ఖర్మ!"

"న్యాయస్థానం [illegible]. త్యాగమూర్తా?— ముండలకా?— నే దేనికీ ఇవ్వను" అని ఖచ్చితంగా చెప్పటంతో.

"నా ఉద్యోగం పో[illegible] [illegible]—నిరాధారుడ నైనా!— అహాహ్హాహా న[illegible] [illegible]! [illegible] రమణీ!!" అంటూ [illegible] బయటికి వెళ్ళిపోయాడు.

"ఛీ మూర్ఖుడు తన త్యాగమునకి నన్ను [illegible] బలి[illegible]!— తుచ్ఛుడు. ఏ న్యాయం చేస్తాడు? సర్వ[illegible] ప్రతిఫలం అనుభవిస్తాడు. ఇలాంటి త్యాగమూర్తులు ఎంత కాలం బతుకుతారు? నీవు నాకు భర్తా! నేను భార్యనా!!' అనుకొంది రమణి.

అది [illegible] ఆగి పోతుందా! చింతామణి—నా చింతామణి బ్రతికి బాగుండాలి [illegible] ఆ ముసలాడు చస్తూ చస్తూ—[illegible] జరగాలని ఉందో అలా జరుగుతుంది. అని [illegible] చింతామణి ఇంటికి నడచిపోయాడు.

'[illegible]! [illegible]'

'[illegible]!'

"[illegible]" [illegible] ఉన్న రసికుడు [illegible] వచ్చి [illegible] ఆహ్వానించింది. [illegible] ప్రవేశించాడు.

"ఈ [illegible] మృదువుగా [illegible]—"

"[illegible] పడి [illegible]"

'[illegible]'

'[illegible] నాకు' అని అతను [illegible]

'[illegible]'

'[illegible] తే [illegible]'

'[illegible] ఆతని చేయి పట్టుకుని [illegible]

ఆ క్షణంలో అతను [illegible] లేదు. ఆ [illegible] సమయంలో ఆతనికి [illegible] మొ[illegible]

ఈ చింతామణి [illegible] బాగా [illegible]ంటుంది కాని—[illegible] అంద మంతా అ [illegible]

రకమయినది. చింతామణిలో ఉండే చురుకుతనం లేదు. ఉందేమో నాకు తెలీదు. ఎప్పుడయినా ఒక్క ముద్దయినా ఇవ్వలేదు. సరేలే అదంతా ఎందుకు' అని ఆత డాలోచిస్తూంటే—

'ప్రియా—ఏమి టాలోచిస్తున్నారు?' అంది ఆతని తల నిమురుతూ.

'ఏ ముంది?—ఏమీ లేదు'

'అడగడం మరచిపోయా—'

'ఏమి టది అడుగూ—ఆలస్య మెందుకూ'

'ఎందుకులెస్తురూ—మీకు కోప మొస్తుంది' అని అంటూ ఆతని చొక్కా గొత్తాలు సర్దుతూ అంది.

'నా కెప్పు డయినా నీ మీద కోప మొచ్చిందా! చెప్పు. మణీ' అంటూంటే ఆమె—

"మీ రీ వేళ నూ కేసుకోలే దేం!"

"ఓస్! యిదా ఈమాత్రంలో కోప మెందుకూ!"

"ఎందు కేసుకోలేదూ"

'కొంచెం సుస్తీగా ఉండి వేసుకోలేదు'

"అబ్బా సుస్తీచేసిందా!" అంది ఆతనిచేయి చూస్తూ—

'అవునులే కానీ—కొంచెం గ్లాసులో పో సియ్యి'

"అదే చెప్పా లనుకున్నాను మరిచిపోయా!"

'ఏమి టదీ?'

'ఈవాళ బ్రాందీ అయిపోయింది. తెప్పించాలి'

'ఊ! తెప్పించూ'

'డబ్బు కావొద్దూ?'

"ఈవాళ లేదు మణీ! రేపో ఎకరం భూమి పాడాలి."

"ఆ! మీపేరిట ఉన్న భూ మంతా అమ్మే శారటగాదూ!"

"అవును. అమ్మేశా!"

"అయితే లేవు మళ్లీ భూమి ఎల్లా అమ్మేశారు."

"నా భార్యకు టోకీ వేయాలి" అన్నాను. చేతులు నలుపు కుంటూ ఆమె ముఖంలోకి దీనముగా చూస్తూ—

'మీ తరముగాదు'

'ఏమిటి'

'మీ భార్య అసాధ్యురాలని మీరే ఓసారి చెప్పారుగా'

'ఎలాగయినా ప్రయత్నించాలి'

'అంతేగానీ ప్రస్తుత నేమీ లాభంలేదన్నమాట' అని ఆమె తీక్షణంగా అడుగుతే—

"ఏం చెయ్యను మణీ! ఉన్నదంతా బ్రాందీషాపులకీ నీకూ ఖర్చుచేశాను.'

"ఏమిటి నాకోసం ఖర్చుచేశావా? చాల్లెంక డబ్బున్నలేనివారు ఇక్కడ కెందుకూ! నడవండి' అని ఖచ్చితంగా చెప్పేసరికి మూర్తి డంగైపోయాడు. అతనిముఖం వెలవెలబోయింది.

'నామీద యింత నిర్దయా మణీ' అని అతను చాలా దీనంగా అన్నాడు.

'నిర్దయ కిందులో నే జేసిన దేముందీ—మా అమ్మ వింటంటే ఊరుకోదు—డబ్బులేనివారిని యింట్లోకి ప్రవేశించకూడదు'

'నామీద ఎంతో ప్రేమఉందని చెప్పేదానవు కదూ మణీ! ఇంతలోనే యిలా మారిపోయావా'

'మొన్నటివరకూ సూట్లూ బూట్లూ వేసుకుని డబ్బు వెదజల్లిన మీరిలా మారడముచేత నేనుకూడా యిలా మారవలసివచ్చింది.

"అయితే యింతకాలంనుంచి నా డబ్బును ప్రేమించావా నీవు అని ఆశ్చర్య విషాదాలతో తీక్షణంగా అడిగాడు

చాల పొరబడుతున్నారు. నేనకాదు. ఏ వేశ్యఅయినా సరే ధనమునేగాని వ్యక్తులను ప్రేమించదని నిర్మొహమాటముగా చెప్పింది.

"మణీ! నువ్వు నన్నిలా అవమానించి పొమ్మనడానికి కారణం లేదు."

ఆమె పక్కున నవ్వింది. అతని కోపం ప్రజ్వరిల్లింది. పళ్ళు పట పటా కొరికాడు.

నాయకీ ఈ శ్రీకృష్ణమూర్తిని నాశనం చేస్తే. అనగానే అతను కోపం పట్టలేక రెండు చెంపకాయలు కొట్టాడు.

'ఆ! దుష్టుడా!—అన్యాయం!—లోకనాయకీ!—వనకీరాణం — మీరందరూ చూడరండీ! అంటూండగానే మిద్దెమీదనున్న యువకుడు క్రింద కూటికి మొలనున్న బాకుతీసి మూర్తిమీదకు కలియబడ్డాడు. మూర్తి ఆబాకుతో అడుగునకున్న ఒకపోటులో చంపి—చింతామణిని మరియొకపోటు పొడిచి బాకు మొలలో దూర్చి అమాంతముగా పరారయ్యాడు.

'హత్య—హత్య—చింతామణిని హత్యచేశాడు—' అని ఆ వేశ్యవాడంతా ప్రతిధ్వనించింది.

చీకటితెరలలోనుంచి మూర్తి తిన్నగా రాధిక చేరుకున్నాడు. అతని ముఖం నిండా రక్తం. చేతులనిండా రక్తం. బట్టలనిండా రక్తం ఉంది రమణి అతనిని చూడగానే వణికిపోయింది.

"ఏమే! రమణీ! ఇలా చూడు. రెండుఖూనీలు చేశాను. ఇప్పుడు బెజవాడబండికి పావుగంట టయిముంది. అక్కడ్నించి నైజామ్ పారిపోవాలి. నీ దగ్గర వున్న వెయ్యి రూపాయలు నగలూ ఇవ్వాలి."

"నే నివ్వను" అని ఆమె ధైర్యంచేసి చెప్పింది.

'ఇచ్చినాసరే చచ్చినాసరే మూడోప్రాణం" అని గర్జిస్తూ మీదకి వచ్చాడు

'ఏమైనా నాకే నేనియ్యనని ఏదో చెప్పబోతుంటే—

'ఇదిగో యియ్యవ్వూ-ఊ-'అని గట్టిగా కైజారు జూపెను.

ఆమె అది నాది కావ్యమని తేలతేసి నేల కొరిగిపోయింది.

అంత ఒంటిమీద వస్తువులన్నీ తీసికొని యింటిలోనున్న రూపా యలు జేబులోవేసుకొని తొందరగా గుమ్మందాటబోతూ లోపల—

వెనుకనుండి Hands up - Hands up అని కేకలు వినిపిం చాయి. అంతలోనే

'ఫట్-ఫట్-ఫట్'మని రివాల్వరు శబ్దాలు వినిపించాయి. మూర్తి శరీరం నేలకూలి వాలిపోయింది.

నలుగురూ మూగారు. నాలుగువిధాలా మాటలనాడారు. ఆ శవాన్నికూడా ఆదరించేవారు లేకపోయారు.

రమణ పుట్టింటికి వచ్చింది.

"ఏమే రమణా ఒంటరిగా వచ్చేవేమిటే! అని నారమ్మగా రనగానే—

"ఏముందే అమ్మా—అంతా అయిపోయింది."

'ఏం జరిగిందమ్మా ఇంట్లోంచి వెళ్ళిపోయినావా లేక అంతలో ఏం వచ్చిందో చెప్పవే'

'చ-చ-చచ్చి-పో-పోయారే అమ్మా' అతికష్టంగా చెప్పి గొల్లుమంది.

నారమ్మ మరింత గట్టిగా ఏడ్చింది. నరసయ్యగారుకూడా అదే సమయానికి ఇంటికి వచ్చారు. ఇంటిచుట్టూ నలుగురూ మూగారు. ఇంట్లో అంతా ఏడుస్తుంటే—నరసయ్య కారణం తెలుసు కోవాలని ఆలోచించి—

'ఎందుకే రమణా...'

'మీ అల్లుడు—'

అంతకు చాలాసేపటికిక్రితం ఊరడిల్లిన రమణ—

'మరణించారు' అని చావుకబురు చల్లగా జారేసింది.

'ఆ! చనిపోయాడా!—ఎప్పుడు?—ఎందుకు?—ఎలాగ?—'

'నిన్న రాత్రి పదింటికి ఇద్దర్ని ఖూనీచేస్తే—పోలీసు లాయనను కాల్చివేశారు.'

'ఖూనీ!—ఖూనీ ఆ! ఖూనీచేశాడా!—ఆతనే!—' అని సూరమ్మ-

"అసి ఖూనీచేశాడని నిర్ధారణ కాందే ఎందుకు కాల్చారు."

అని నరసయ్య అడిగాడు.

"బోగందాన్ని—బోగంగానితో ఉన్న ఓ తెలగా యువకుడ్ని ఖూనీచేసి వచ్చారు రక్తంతో తడిసిన బట్టలతో—'

"నన్ను నగలన్నీ ఇమ్మన్నారు—ఒక వల్లపూసైనా కూడా లాభం లేదని తెగించి చెప్పాను. పొడుస్తా ఇవ్వకపోతే అని—"

కత్తి చూడగానే ఒళ్ళు తెలియకుండా పడిపోయాను. నానగలూ యింకా యింట్లో ఉన్న డబ్బు పట్టుకుని పారిపోతూంటే పోలీసులు తక్షణం రూలుప్రకారం కాల్చిపారేశారు.'

౮

'ఏరా బాబూ!—నామాట వినవూ!—తల్లినిరా!—'

'ఒక్కడవేరా!—వంశ ముండొద్దు నాయనా!'

'వద్దే అమ్మా!—నా కిష్టం లేదు' అని మోహన్ సమాధాన మిచ్చాడు.

'వచ్చే నెలనుంచి రాజమండ్రిలో హెడ్మాష్టరువు కాబో తున్నావు. పెళ్ళీ పెడాకులూ లేకుండా ఒక్కడివూ ఉంటావా!—బాగుందిరా బాబూ—''

'మీరుకూడా అక్కడికే రండి. ఒకవిషయం—'

రేపు సాయంత్రం ఎవరినో ఒకర్ని పెళ్ళిచేసుకుంటా నని చెప్పేస్తా—మీ రింక అడ్డుపెట్టకూడదు.

అని మోహన్ డాబా మీదికి పోయాడు. చేతిలో ఓ పుస్తకం పట్టుకుని—వారి డాబాపక్కనే నరసయ్యగారి మేడ ఉందని చెప్పాను గదూ! మోహన్ ఏమి తోచక రమణి కనిపిస్తే చాలు. తననువివాహ మాడమని కోరా లనుకున్నాడు

మేడమీద కిటికీగుండా సంధ్యాశోభను రమణీయంగా చూస్తోంది. మనరమణి. మోహన్ ను ఆమె చూసింది' అతన్ని చూడగానే హృద యం బద్దలైపోతూండేది. చూడకుండా యుండాలని ఎంత ప్రయ త్నించినా అలా ఉండలేకపోయేది—అతనికేసి దీక్షగా చూస్తుండేది.

మోహన్ ఆమెకేసి చూశాడు. పలకరించాలనే నిశ్చయంతో కిటికీ చేరువలో కొచ్చాడు. అతడామెకేసి చూడగానే దృష్టిని మరి యొకవైపు మరల్చుకుంది రమణి.

అయినా మోహన్ నిరాశ చెందలేదు. అక్కడనే నిలుచుని ఆమె ముఖములోనికి చూస్తు—రమణి అని పిలిచాడు.

రమణి ఉలికిపడింది. కానీ ఆమె వినిపించుకోనట్లే ఊరుకుంది.

'రమణీ' అని మరికొంచెం గట్టిగా పిలిచాడు. రమణి కొంచెము సిగ్గుపడుతూ అతనికేసి చూసింది. కాని—

'రమణీ'' అని కొంచెం తగ్గుస్వరంలో తిరిగి పిలిచాడు.

"ఎందుకూ' అన్నట్లుగా ఆమె కళ్ళతో చూసింది.

'రమణీ! నీతో మాట్లాడాలని ఉంది'' అని ధైర్యంగా అన్నాడు.

'మాట్లాడటాని కేముంది'' అని నెమ్మదిగా ప్రశ్నించింది.

'అలా గనకు నీతో చాలావిషయాలు మాట్లాడాలి'

"మాట్లాడుతున్నావుగా—మాట్లాడు'

'ఇక్కడనుంచి మాట్లాడడంవల్ల లాభం లేదు. మీ యింటికి రావాలి.'

"మాయింటికా''

'ఔను'

"రా" అని రమణి అనగానే చాలా సంతోషించాడు. మూడేసి నాలుగేసి మెట్లు ఒక్కొక్క అంగలో డాబా దిగాడు. సూరమ్మ వంట హడావుడిలో ఉంది. ఇంట్లో ఎవరూ లేరు. అతని కది మంచి అవకాశం కనిపించింది. నాలుగేసి—ఐదేసిమెట్లు ఒక్కొక్క అంగచొప్పున నాలుగైదు అంగల్లో నరసయ్యగారి మేడ నెక్కాడు మోహన్.

రమణి లేచి ప్రక్కగా నిలబడింది.

'రమణీ! కూచో' అంటూ మోహన్ ఆ కుర్చీ నామెకు దగ్గరగా నెట్టాడు. రమణి తలవంచుకుని కుర్చీలో కూర్చుంది. మోహన్ కూడా ఆ చేరువలోనే కుర్చీలో కూర్చున్నాడు.

'నిన్నొక్క విషయం కోరడానికి వచ్చాను.'

'నన్ను కోరడానికి—నేనే మివ్వగలను'

'సర్వమూ ఇవ్వగలవు' అని అతడప్రయత్నంగా అన్నాడు.

'మోహన్!—' అంది.

రమణి అతని నలా పిలిచి సుమారు ఒక సంవత్సరమయి ఉంటుంది. అతని చెవులకు—హృదయానికీ అపరిమితానందం కలిగింది.

'రమణీ!—ఏమిటో చెప్పబోయి మానేశావేం?'

'నా సర్వమూ ఇదివరకే ఒకరపహరించారు.'

"అవును. ఇదివరకు నీ సర్వమూ అపహరించినది నేనే" అని అతడు ధీమాగా సమాధానం చెప్పాడు. ఆమాటకు ఆశ్చర్యపోయింది.

'నీ భర్తకూ నీకూ ఎటువంటి సంబంధమూ లేదు. నీ వెప్పుడయినా స్పర్శనల్లనయినా ఆనందింపజేశావా?—ఎప్పుడూ లేదు—దానికి మన ప్రేమబంధం కారణం. అలాంటప్పుడు అతడు నీ భర్త అని అనడానికికూడా ఆస్కారం లేదు.' అని అతడు తీక్ష్ణంగా సమాధానమిచ్చాడు. ముసుగులో గుద్దులాట ఎందుకని అతను స్పష్టంగా మనసులోది అనేశాడు.

'అయి తే ను వ్వనే దేమిటి?'

'నీవు—నీవు' అత నేమో చెప్పా లనుకుంటున్నాడు గాని చెప్ప లేక పోతున్నాడు.

'నీవు—నీవు అంటున్నా రేమిటో కూడా పూ ర్తిచెయ్యి' అని ఆమె అంది.

మోహన ఆమెముఖంలోకి పరీక్షగాచూశాడు. ఆమెముఖంలో అతని కా శా రేఖలు కాన్పించాయి.

'రమణీ!—'

'... ... ...'

'నీవు నా భార్యవు'

'అలా ఎన్నటికీ ఒప్పుకోను'

'ఒప్పుకు తీరాలి'

'నువ్వన్నంత మాత్రాని అలా జరగదు.'

జరుగుతుంది రమణీ!—నేను నిన్ను పునర్వివాహం చేసుకుం టాను. ఇదే నే జెప్పతలచిన ముఖ్యవిషయం.

ఆమె ఎందుకో చిరునవ్వు నవ్వింది,

'నీకూ—నాకూ తల్లిదండ్రులున్నారు—మన ఇష్టానుసారం జరగడానికి వీలు లేదు.'

'నే అందరినీ ఒప్పించగలను.' అని అతను ధైర్యంగా అంటే—

'నా కింతమాత్రమను ఇష్టం లేదు'

'ఆ! రమణీ!—ఎంత కఠోరమైన మాట చెప్పావు—పదహారేండ్ల ప్రాయమునుంచీ వైధవ్య మనుభవిస్తావా!'

'అనుభవించగలను.'

'నే నీ ఒంటరిజీవితం గడపలేను.'

'ఎవరి్నైనా వివాహమాడు—'

"రమణీ నామాట విన్నావూ. నాకోర్కె తీర్చావూ. నాజీవితం నీ జీవితం గంగపాలు చెయ్యకు" అని ఆమె రెండుచేతులూ పట్టుకొని బ్రతిమాలాడు.

ఆమె మరియొక చిరునవ్వు నవ్వింది.

"రమణీ!—రమణీ" అని మోహన్ ఆమెను బ్రతిమాలుతుండగా మేడమీదికి వచ్చిన సూరమ్మకూడా నవ్వాపుకోలేక పోయింది — నవ్వనూ లేక పోయింది.. అందువల్ల చప్పుడు చెయ్యకుండా దిగిపోయింది.

నామీద దయ లేదూ— ప్రేమ లేదూ.

'లేదని ఎలా గలను' అని లోపలనుకుంటూన్న మాటను గభాలున పైకనేసింది

అతి ఆనందము పట్టలేక ఆమెను కౌగలించి ముద్దుపెట్టుకున్నాడు.

ఆ ఇంట్లో వారంతా ఆశ్చర్యాన్ని పొందారు. ఒకరిముఖాలలో కొకరు చూచుకొన్నారు.

'రమణ మీ నాన్నగారికి కూడా తెలియదా ఏం' అంటూ తీసుకెళుతున్నాడు, వారందరూ చాటుగా తప్పుకున్నారు.

కాని మోహన్ చెల్లెలు మాత్రం,

చూశాను లే! అంటూ రమణను వెక్కిరిసి పట్టుకులాగింది.

సమాప్తము.

బాలాజీ ప్రెస్, రాజమండ్రి—కాపీలు 1000; 18—5—1[illegible]